కర్నూలు | నంద్యాల
వార్త
17 మే , 2024 శుక్రవారం పేజీలు 4

# స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద.. పటిష్ట భద్రత..!

- నిత్యం అప్రమత్తంగా ఉండాలి
- ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎన్నికల అధికారి కలెక్టరు, ఎస్పీ



**నంద్యాల, మే 16, ప్రభాతవార్త ప్రతినిధిః** పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించి ఆర్‌జిఎం, శాంతిరాం ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద భద్రత చర్యలు అత్యంత పకడ్బందిగా ఉండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు డా. కె శ్రీనివాసులు, జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డిలు భద్రత సిబ్బందిని అదేశించారు. గురువారం సార్వత్రిక ఎన్నికల పోలింగ్‌కు సంబంధించిన ఈవిఎం బాక్స్‌లను భద్రపరిచన ఆర్జీఎం, శాంతి ఇంజనీరింగ్, ఫార్మసీ కళాశాలలను తనిఖీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద ఏర్పాటు చేసిన మూడంచల కేంద్ర పోలీస్ బలగాల గార్డులు జిల్లా ఆర్మీ పోలీస్ గార్డులు, సివిల్ పోలీస్ బందోబస్తు కౌంటింగ్ వరకు అనునిత్యం అప్రమత్తంగా ఉంటూ గట్టి బందోబస్తు నిర్వహించాలన్నారు. భద్రత చర్యల్లో ఎలాంటి అలసత్వం ఉండరాదన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు పరిసర ప్రాంతాలలో 144 సెక్షన్ అమలు ఉంటుందని నిరంతరం సిసి కెమెరాలు నిరంతరం పర్యవేక్షించేలా పోలీసుల పహారా ఉండాలని అదేశించారు. డిఎస్పీస్థాయి అధికారి 24 గంటల పాటు భద్రతను పర్యవేక్షిస్తుంటారన్నారు. ఎలాంటి అగ్నిప్రమాదాలు జరగకుండా ఫైర్ ఇంజన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. విద్యుత్ అంతరాయం లేకుండా జనరేటర్‌ను కూడ ఏర్పాటు చేశామన్నారు. స్ట్రాంగ్ రూమ్‌లు తెరిచే ముందు మరియు మూసే సమయంలో...

2లో

# శ్రీశైలం ఒకటవ పట్టణ.. రక్షక భటుడు.. ఆత్మహత్య..!

**నంద్యాల జిల్లా శ్రీశైలం మండలం శ్రీశైలక్షేత్రంలో గల.. శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్ స్టేషన్‌లో విధులు నిర్వర్తిస్తున్న బి.శివశంకర్‌రెడ్డి (46) సంవత్సరాలు అను రక్షక భటుడు పోలిస్ స్టేషన్‌లోనే విశ్రాంతి తీసుకోనే గదిలో తుపాకీతో కాల్చుకోని అత్మహత్యకు పాల్పపడ్డాడు. బుదువారం రాత్రి సెంట్రిడ్యూటి చేస్తునే తెల్లవారు జామున గంటలు 5.15 నిమిషములకు అత్మహత్యకు పాల్పడ్డాడు.**






**శ్రీశైలంప్రాజెక్టు, మే16, ప్రభాతవార్త** ఉదయం సహచర సిబ్బంది వచ్చి చూస్తే శివశంకర్‌రెడ్డి కనబడకపోయేసరికి సిబ్బంది వెతకగా విశ్రాంతి గది మూసిఉండడం గమనించి సిబ్బంది కిటికి గుండా చూడగా పడిపోయి ఉండడం గమనించి సిబ్బంది ఆదికారులుకు సమాచారం అందజేసారు. ఈక్రమంలోనే హుటా హుటిన స్టేషన్‌కు చేరుకున్న స్థానిక సర్కిల్ ఇన్స్‌పేక్టర్ ప్రసాదరావు, టుటౌన్ ఎస్.ఐ గంగయ్య యాదవ్‌తో కలసి సంఘటన స్థలాన్ని పరిశీలించారు. తదుపరి ఉన్నతాదికారులకు సమాచారం తెలిపారు. రక్షక భటుడు అత్మహత్యకు పాల్పపడ్డ సంగతి క్షేత్రంలో చర్చానీయాంశంగా మారింది. ఈక్రమంలోనే ఆత్మకూరు డిఎస్పి ఎ.శ్రీనివాసరావు శ్రీశైలం ఒకటవ పట్టణ పోలిస్‌స్టేషన్‌కు చేరుకోని సంఘటనకు గల ప్రాధమిక విచారణ జరిపారు. అనంతరం డిఎస్పి ఎ.శ్రీనివాసరావు విలేఖర్లతో మాట్లాడుతూ..

• వివరాలు 2లో

# నల్లమలలో.. పర్యాటక శోభ..!

- వేసవి కాలంలో అధిక సంఖ్యలో తరలివస్తున్న పర్యటకులు
- శ్రీశైలం, మహనంది, వైఎస్సార్ స్మృతి వనంతో పాటు ఏకో టూరిజం
- సప్తనదుల సంగమేశ్వరం నుంచి కృష్ణతీరం వరకు ఆహ్లాదకరమైన వాతవరణం
- వెలుగోడు రిజర్వాయార్ నల్లమలలో జంగిల్ సపారిలో పర్యటకులను
- కనువిందు చేస్తున్న వన్యప్రాణి జంతు జాలం
- పర్యటకశాఖ అభివృద్ధి చేస్తే నల్లమలలో ప్రభుత్వానికి మరింత ఆదాయం
- చరిత్రలుగా చెబుకునే అటవీ సంపద పర్యటకూల ఆకర్షణ
- వర్షాకాలంలో వాటర్ పాల్స్‌తో నల్లమలలో ఎన్నో దాగి ఉన్న అందాలు



రాష్ట్రంలో పర్యటకశాఖ హబ్‌గా నల్లమలలో దాగి ఉందని చెప్పవచ్చు. ఎన్నో పుణ్యక్షేత్రాలు అరుదైన ప్రదేశాలతో పాటు పచ్చని నల్లమల అడవులో ప్రయాణించే పర్యటకులకు ఎన్నో పక్షులు, జంతువులు, వివిద రకాల వన్యప్రానులు, అరుదైన వృక్ష జాతిఉన్న సంపదతో పాటు నల్లమలలో అనుమతులులేని ప్రదేశాలలో పర్యటకశాఖ అలాగే దాగి ఉన్న అందాలతో పాటు ఎన్నో వింతలు విశేషాలు మనం తెలసుకుందాం. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని నంద్యాల జిల్లా శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాల పరిధిలోని నల్లమల అటవీ ప్రాంతంలో ఎంతో ఆహ్లాదకరమైన వాతవరణంలో పర్యటకుల శోభ కనువిందు చేసే విదంగా ప్రయాణంను ముందుకు సాగనించవచ్చు. వేసవి కాలంలో కుటుంబ సమేతంగా పర్యటకులను సందర్శించే విదంగా నల్లమల చుట్టు ప్రాంత పరిధిలో ఎన్నో వింతలు ఉన్నాయి. వీటిని ఆసక్తిగా చూసేందుకు పర్యటకులు రాష్ట్రాల నలుమూలల నుంచి ఎంతో మంది వాహనాల ద్వారా ఆయా ప్రాంతాలకు తరలి వెళ్తూంటారు. ఈ నేపధ్యంలోనే ఆత్మకూరు వన్యప్రాని వన్యప్రాని అటవీ డివిజన్ పరిధిలోని నాగులూటి రేంజ్‌లో ఏకో టూరిజంను ఏర్పాటు చేసి పర్యటకులకు పచ్చని అడవులు చూపిస్తూ ప్రత్యేక కాటేజిలను ఏర్పాటు చేసి ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా పర్యటకులకు కావాల్సిన మౌళిక సదుపాయాలను కల్పించారు.

• వివరాలు 2లో

**ఆత్మకూరు మే17, ప్రభాతవార్త:** ఇక్కడికి వచ్చే పర్యటకులకు ఉదయం 7.30సమయంలో జంగిల్ సపారి ద్వారా అడవి మార్గంలో వన్యప్రాని జంతు జలాంను పర్యటకులు చూసే విదంగా అటవీశాఖ అధికారులు చూసే విదంగా ఏర్పాటు చేశారు. దేశంలోనే ఎంతో ప్రసిద్ది గాంచిన శ్రీశైలం పుణ్యక్షేత్రం మహనందిలో వెలసిన మహనందీశ్వరుడుతో సప్తనదుల సంగమేశ్వరం రాష్ట్రంలో చదువుల తల్లి సరస్వతి ఏకైక ఆలయం కొలనుభారతిక్షేత్రంతో పాటు మరి కొన్ని సప్తశివాలయాలం ఉంటూ ఆ పరిధిలోనే మరెన్నో వింతలు విశేషాలు ఉన్న నల్లమలలో పర్యటకశాఖ అభివృద్ది చేసేందుకు 2016 సంవత్సరంలో కృష్ణ పుష్కరాలు రావడంతో



# రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ.. అధికారం చేపట్టబోతుంది..!

- టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కెఇ కృష్ణమూర్తి



**కర్నూలు న్యూసిటి, మే 16, ప్రభాతవార్తః** మే 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, బిజెపి, జనసేన కూటమి విజయాన్ని సాధించనున్నదని ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు పదవి బాధ్యతలు చేపట్టనున్నారని మాజీ ఉప ముఖ్యమంత్రి, తెలుగుదేశం పొలిట్‌బ్యూరో సభ్యులు కెఇ కృష్ణ మూర్తి వెల్లడించారు. గురువారం జిల్లా టిడిపి పార్టీ కార్యాలయాన్ని సందర్శించిన సందర్భంగా పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సోమిశెట్టి వెంకటేశ్వర్లు, రాష్ట్ర పార్టీ కార్యదర్శి వై నాగేశ్వర్‌రావు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి అకేపోగు ప్రభాకర్, లీగల్‌సెల్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శి కెఇ జగదీష్, ఎల్‌వి ప్రసాద్‌లతో కలిసి మీడియాతో మాట్లాడుతూ ఈ విషయాన్ని వెల్లడించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్‌జగన్ మోహన్‌రెడ్డి 2019లో మోస పూరిత వాగ్దానాలు ఇచ్చి ఒక్క అవకాశం అంటూ ప్రజలను బ్రతిమాలి ఎన్నికల్లో గెలుపొందిన తరువాతన జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని సమూలంగా నాశనం చేసి అన్నివర్గాల ప్రజలను ఇబ్బందులు చేసినందున వారి పాలన పట్ల విసిగివేశారిన రాష్ట్ర ప్రజలు ఈ ఎన్నికల్లో వారికి బుద్ధి చెప్పారని దీనికి ఉదారహణ. పార్టీల ప్రమేయం లేకుండానే ప్రజలు స్వచ్ఛదంగా ముందుకు వచ్చి తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకున్నారు. రాష్ట్రాన్ని జగన్ భారీ నుండి కాపాడుకోవాలన్న ఉద్దేశంతో ఎంతో మంది సుదూర ప్రాంతాల నుంచి తమ స్వస్థలాలకు వచ్చి తమ ఓటు వేశారన్నారు. రాష్ట్ర భవిష్యత్తును తీర్చిదిద్దగల శక్తి సామార్థ్యలు ఒక్క చంద్రబాబు వల్ల సాధ్యమవుతుందని వారికున్న అనుభవంతో రాష్ట్రాన్ని బాగుచేస్తారన్న నమ్మకంతో ప్రజలు స్వచ్ఛదంగా ముందుకు రావడమే ఇందుకు నిదర్శనం అన్నారు. పార్టీ సానుభూతి పరులపైన దాడులకు దిగడవాన్ని బట్టి వైసీపీ ఓటమిని గ్రహించి ఇలా దాడులకు పాల్పడడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షులు నాగరాజుయాదవ్, టిఎన్‌టియుసి అధ్యక్షులు నరసింహులు, మైనార్టీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి షేక్షావలి, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా టీజీ వెంకటేష్ జన్మదిన వేడుకలు



**కర్నూలు విద్య, మే 16, ప్రభాతవార్తః** రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పుట్టిరోజు వేడుకలను కర్నూలు నగరంలో ఘనంగా నిర్వహించారు. రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్ పుట్టిరోజు సందర్భంగా నగరంలో సంకల్‌బాగ్‌లో ఉన్న తన నివాసంతో పాటు హోటల్ మౌర్య ఇన్ కాంప్లెక్స్‌లో ఉన్న ఆయన కార్యాలయ అభిమానులతో కిక్కిరిసిపోయింది. టిజీ వెంకటేష్ పుట్టిన రోజు నేపధ్యంలో నగరంలోని ఆయన నివాసం వద్ద గురువారం తెల్లవారుజాము నుంచి అభిమానుల సందడి మొదలయింది. టీజీ వెంకటేష్ పుట్టిన రోజు పురస్కరించుకొని రాజకీయ ప్రముఖులు ఆయన అభిమానులు, నగర ప్రముఖులు వివిధ సామాజిక వర్గాలకు చెందిన సంఘాల ప్రతినిధులు, టీజీవి గ్రూప్ సంస్థల ఉద్యోగులు సిబ్బంది అధిక సంఖ్యలోతరలివచ్చిన ఆయనకు పూలమాలలు వేసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు బర్త్‌డే కేక్‌లను కట్‌చేశారు. నగరంతో పాటు ఉభయ తెలుగు రాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుంచి పలువురు ప్రముఖులు తరలివచ్చి రాజ్యసభ మాజీ సభ్యులు టీజీ వెంకటేష్‌కు పుట్టి రోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీజీ వెంకటేష్ దంపతులను వేదపండితులు ఆశీర్వదించారు. తన పుట్టినరోజు వేడుకలకు వచ్చిన వారిని అప్యాయంగా పలకరించి అభినందించారు. పదవులు ఉన్నా లేకపోయినా ప్రజలకు సేవ చేయడమే పరమవాధిగా పెట్టుకున్న టీజీ వెంకటేష్ భగవంతుని ఆశీస్సులు మరింత ఉన్నత స్థాయిలో చేరుకోవాలని అకాంక్షించారు.

# బౌన్సర్లను ఏర్పాటు చేసుకున్నామని వ్యాక్యానించడం సరికాదు

- భూమా అఖీల ప్రియ



**ఆళ్లగడ్డ, మే 16, ప్రభాతవార్తః** ఎన్నికల్లో తాము బౌన్సర్లను ఏర్పాటు చేసుకున్నామని గంగుల ప్రభాకర్‌రెడ్డి వ్యాక్యానించడం సరికాదని మాజీ మంత్రి, టీడిపి ఎమ్మెల్యే అభ్యర్థి భూమా అఖీల ప్రియ అన్నారు. గురువారం ఆళ్లగడ్డ లోని తమ స్వగృహంలో మీడియా సమావేశంలో మాట్లాడుతూ ప్రశాంతంగా ఉన్న ఆళ్లగడ్డలో వైకాపా వారే అలజడులు సృష్టిస్తున్నారని ఎన్నికలకు ముందుగానే నంద్యాలకు చెందిన రౌడీషిటర్లు ఆళ్లగడ్డకు రావడం జరిగిందన్నారు. తమ అనుచరులపై నిఖీల్‌పై దాడిచేసిన వారు నంద్యాలలో కానిస్టేబుల్ హత్యకేసులో ముద్దాయిలైన ఖవ్వా బ్యాచ్ అన్నారు. పోలీస్ వ్యవస్థ మీద తమకు నమ్మకం లేక తాము ఫిర్యాదు చేయలేదన్నారు. వైసీపీ వారే అరాచకాలు సృష్టిస్తు తాము బౌన్సర్లను ఏర్పాటు చేసుకున్నట్లు గంగుల ప్రభాకర్‌రెడ్డి వ్యాక్యానించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. నిఖీల్‌పై దాడిచేసిన బృందంలోని వ్యక్తిని కిశోర్‌రెడ్డి కొత్తపల్లిలో పోలింగ్ బూత్‌లో ఏజెంట్‌గా కూర్చోబెట్టాలని ప్రయత్నం చేశారని ఆరోపించారు. రుద్రవరంలో గంగుల ప్రభాకర్‌రెడ్డి ఆయన కుమారుడు గంగుల బిజేంద్రారెడ్డి వాహనంలో గాజుసీసాలు, రాళ్లు ఉంచుకోని ప్రయాణం చేయడం జరిగిందని పోలింగ్‌రోజు చివరి నిమిషంలో వారే అల్లర్లు సృష్టించేందుకు ప్రయత్నించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాము ఆళ్లగడ్డ నియోజకవర్గంలో పోలింగ్‌బూత్‌లు తిరిగినప్పుడు తన వెంట ఉన్నవారు స్థానికులు మాత్రమే ఉన్నారన్నారు. మా వెంట వున్న వ్యక్తులందరికి ఆళ్లగడ్డలో ఓటు ఉందని తెలిపారు. తమ బాడీగార్డు నిఖీల్‌పై దాడిచేసిన కేసుకు సంబంధించి ఎవి సుబ్బారెడ్డిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటి కేసు నమోదు కావడం జరిగిందని తెలిపారు. ప్రజలు భారీగా ఓటింగ్‌లో పాల్గొడం చుస్తుంటే రా ష్ట్రంలో ప్రజలు మార్పును కోరుకుంటున్నారని అన్నారు. ఓటును ఉపయోగించుకుంటున్న ఓటర్లలందరికి కృతజ్ఞతలు తెలుపుతున్నానని అలాగే సజావుగా ప్రజలు ఓటు వేసేందుకు భరోసా కల్పించి కృషిచేసిన పోలీసులకు ధన్యవాదాలు తెలిపారు.

# శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవం


**మిడుతూరు, మే16, ప్రభాతవార్త;** మండలకేంద్రమైన మిడుతూరులో ఈనెల 19వ తేదీ నుంచి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన మహోత్సవాలు, వివిధ రకాల పందేం పోటీలు జరగనున్నాయి. 19వ తేదీన జరిగే గుర్రం పందెల్లో గెలుపొందే విజేతలకు మొదటి, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ బహుమతులుగా 25 తులాల వెండి, 20 తులాల వెండి, 15 తులాల వెండి, 10 తులాల వెండి, ఐదు తులాల వెండి అందజేయనున్నారు. అదేరోజు ట్రాక్టర్ రివర్స్ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి, రెండవ, మూడవ బహుమతులుగా రూ.3 వేలు, రూ.2 వేలు, రూ.1000 నగదును అందజేయనున్నారు. అలాగే 19వ తేదీన గ్రామ గడపు ఎద్దుల పందెంలు కూడా జరగనున్నాయి. ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలకు మొదటి, రెండవ, మూడవ, నాలుగవ విజేతలుగా నిలిచిన వారికి రూ.15 వేలు, రూ.10 వేలు, రూ.7500, రూ.5 వేలు నగదును అందజేయనున్నారు. ఆరాధన మహోత్సవ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి దేవతల ఆశీర్వాదం పొందాలని కాతా రామచంద్రారెడ్డి, గ్రామ ప్రజలు, కమిటీ మెంబర్లు, నిర్వాహకులు తెలిపారు.



# కలుషిత నీరు తాగి 17 మందికి.. అస్వస్థత..!

- విరేచనాలతో ఆసుపత్రిలో చేరిన గ్రామస్థులు - వైద్యశాలలో చికిత్స పొందుతున్న బాధితులు
- వివరాలు తెలుసుకుంటున్న అధికారులు








**బనగానపల్లె, మే16, ప్రభాతవార్త:** మండలంలోని రామతీర్థం గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకు నుండి కలుషితమైన నీరు తాగి 17 మంది విరేచనాలతో ఆసుపత్రిలో చేరినట్లు గ్రామస్థులు తెలిపారు. రామతీర్థం ఆసుపత్రిలో పది మంది చికిత్స పొందుతున్నట్లు డాక్టర్లు తెలిపారు. అలాగే జిల్లా కేంద్రమైన నంద్యాల జిల్లా ప్రభుత్వాసుపత్రిలో ఆరు మంది చికిత్స పొందుతున్నట్లు తెలిపారు. గ్రామస్థులు కలుషిత నీరు తాగి విరేచనాలు అయినట్లు గ్రామస్థులు తెలిపారు. వైద్య సిబ్బంది హుటా హుటిన గ్రామానికి చేరుకుని చికిత్స అందిస్తున్నారని అలాగే సంబంధిత అధికారులు, డాక్టర్లు ఓవర్‌హెడ్ ట్యాంకులో బ్లీచింగ్ పౌడర్ జల్లి అలాగే నీటి సరఫరా పైపులను కూడా అధికారులు పరిశీలించారు. ఏది ఏమైనప్పటికి రామతీర్థం గ్రామంలో ఓవర్‌హెడ్ ట్యాంకును క్లీన్ చేయక పోవడమే ప్రధాన కారణమని గ్రామస్థులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా అధికారులు ముందు జాగ్రత్త చర్యలు తీసుకుని గ్రామంలోని ప్రజలను కాపాడాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. ఈ సంఘటనతో సంబంధిత అధికారులు గ్రామానికి చేరుకుని నీటి కలుషితానికి గల కారణాలను తెలుసుకుని నివారణ చర్యలు చేపట్టినట్లు తెలిపారు.

# నల్లమలలో.. పర్యాటక శోభ..!



(మొదటి పేజీ తరువాయి ) :
అప్పటి ప్రభుత్వం సంగమేశ్వరం సమీపంలో ఆంధ్రప్రదేశ్ టూరిజం బోటును తిప్పేందుకు ఏర్పాటు చేసింది. అయితే అక్కడా పర్యటకులకు మెరుగైన వసతులు కల్పించకపోవడంతో అది కాస్తా కనుమరుగు అయిందని చప్పవచ్చు. ప్రస్తుతం కృష్ణనది తీరంలో రెండు రాష్ట్రాల సరిహద్దులో రాకపోకలు అధికంగా ఉండడంతో ఆంధ్రప్రదేశ్‌కు రావాల్సిన ఆదాయం తెలంగాణ రాష్ట్రంకు వెల్లడం మరో విశేషం. ఈ ప్రాంతంలో పర్యటకశాఖ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకోని అన్ని మౌళిక సదుపాయాలు చేస్తే నల్లమల పర్యటక హబ్‌గా ఏర్పాటు చేసుకోని ఆదాయ వనరులను సమకూర్చుకోవచ్చు. శ్రీశైలం పుణ్యక్షేత్రంలో భక్తాదులు బ్రహ్మారాంభిక మల్లికార్జున స్వామి ఆశీస్సులు తీసుకోని తిరుగు ప్రయాణంలో ఆత్మకూరు మీదుగా మహనందిశ్వరుడు క్షేత్రానికి వెళ్లే సమయంతో నల్లకాల్వ సమీపంలో స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి స్మృతి వనంను పర్యటకులకు అందుబాటులోకి తీసుకోని వచ్చారు. అటవీశాఖ అధికారులు అనుమతులు ఇస్తే పర్యటకశాఖ అభివృద్ధి... వర్షాకాలంలో ప్రముఖ శైవ పుణ్య క్షేత్రాల సమీపంలో పర్యటకులను కనువిందు చేసే విదంగా ఆహ్లాదకరమైన పచ్చని అడవులో వాటర్‌పాల్స్ ఉన్నాయి. ఈ ప్రదేశాలలో అరుదైన వన్యమృగాలు తిరగడంతో అటవీశాఖ అధికారులు నిషేదించారు. ఆత్మకూరు మండల పరిధిలోని ఇందిరేశ్వరం చెంచు గూడెం సమీపంలో దాదాపు 5 కిలోమీటరుల దూరంలో పెద్ద గుమిత్తం దగ్గర వాటర్‌పాల్స్ దగ్గరికి ప్రతి సంవత్సరం పర్యటకులు అక్కడికి వెళ్తూనే ఉంటారు. కొలనుభారతి పుణ్యక్షేత్రం సమీపంలో మరో వాటర్ పాల్స్ పర్యటకులకు అందుబాటులో ఉంది. అటవీలో ఉండడంతో ఈ ప్రదేశాలను అటవీశాఖ అధికారులు పర్యటకులు వెల్లవద్దని నిషేదించారు. నల్లమల అటవీ ప్రాంతంలో అరుదైన వన్యప్రాణి జంతుజాలం ఎన్నో వృక్షాలు కిలకిల రాగాలతో కోకిల స్వరాలు పక్షి జాతి, ఆహ్లాదకరమైన పర్యావరణంను అందించే పర్యటకశోభ నల్లమలలోనే దాగి ఉందని చెప్పవచ్చు.

పర్యటకులకు వెలుగోడు రిజర్వాయార్ బోటింగ్ పెడితే ఆదాయం.. శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు బ్యాలెన్సింగ్ రిజర్వాయార్‌లో పర్యాటకులకు బోటింగ్ ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి మరింత ఆదయాం పెరిగే అవకాశాలు మెండుగా కనిపిస్తున్నాయి. పోత్తిరెడ్డి పాడు హెడ్‌రెగ్యులేటర్ నుంచి తెలుగు గంగా కుడి వద్దు కాల్వ ద్వారా కృష్ణనది శ్రీశైలం బ్యాక్ వాటర్‌తో బానుచర్ల రెడ్‌క్రాస్ వద్ద వెలుగోడు రిజర్వాయర్‌కు నీటిని దాదాపు 15 టిఎంసిల వరకు నిల్వ ఉంచుకుంట న్నారు. ఈ బ్యాలెన్సింగ్ రిజర్వాయార్‌లో పర్యటకుల శాఖ కనువిందు చేసే విదంగా పర్యటకుల కోసం ప్రత్యేక బోటింగ్ ఏర్పాటు చేస్తే ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పవచ్చు.



అటవీశాఖకు పెరుగుతున్న వైఎస్సార్ స్మృతి వనం ఆదాయ వనరులు... 2009 సంవత్సరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి నల్లమల అటవీ ప్రాంతలోని పావులరాలగుట్ట సమీపంలో హెలిక్యాప్టర్ ప్రమాదంలో మృతి చెందిన సంఘటన అందరికి తెలిసిందే ఆయన ఆశయాలను ప్రజలో నిత్యం కొనసాగించే విదంగా అటవీశాఖ అద్వర్యంలో నంద్యాల - ఆత్మకూరు వెళ్లే రహదారిలో వైఎస్సార్ స్మృతి వనంను ఏర్పాటుచేశారు. ఈ స్మృతి వనంలో పర్యటకులు నిత్యం సందడి చేస్తునే ఉంటారు. ఆత్మకూరు వన్యప్రాని అటవీశాఖకు ప్రతి సంవత్సరం ఆదాయ వనరులు అధికంగా పెరుగుతునే ఉన్నాయి. నల్లమలలో మరోసారి పర్యటకశాఖ దృష్టి సారిస్తే నల్లమలలో పర్యటక శాఖ హబ్‌గా ఏర్పాటు చేసుకోవచ్చని పలువురు పర్యటకులు కోరుతున్నారు.

## నువ్వా నేనా అంటున్న ఇరుపార్టీలు..!

- బెట్టింగ్‌లు సైతం జోరుగా కొనసాగుతున్నాయి
- జగన్ ప్రకటనలో వైసీపీ శ్రేణుల్లో మరింత పెరిగిన ఉత్సాహం
- ఇప్పటికే విజయం మాదే అంటూ కూటమి శ్రేణులు

**బేతంచెర్ల, మే 16, ప్రభాతవార్త:** రాష్ట్రంలోనే ఎప్పుడు తన ప్రత్యేకతను చాటుకునే డోన నియోజకవర్గంలో ఈసారి కూడ ఎమ్మెల్యేగా పోటీచేసిన ప్రధాన పార్టీల అభ్యర్థుల అనుచరులు మాది అంటే మాదే విజయం అంటూ ధీమా వ్యక్తం చేస్తు ఏవరి సామర్థ్యం కొద్ది వారు బెట్టింగ్‌లకు దిగుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికలకు ముందు నుండి అనేక సర్వేలు కూటమికి 100 నుంచి 120 సీట్లు రావచ్చని చాల సర్వేలు తేల్చిచెప్పడంతో కూటమి శ్రేణులు విజయం తమదే అంటూ ధీమాగా ఉన్నాయి. సిఎం జగన్‌మోహన్‌రెడ్డి ఐ ప్యాక్ సర్వే ద్వారా తమకు 151 కంటే అధిక ఎమ్మెల్యే సాధించడంతో పాటు దేశమంతా ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలాగ ఫలితాలు ఉండనున్నాయని ప్రశాంత్ కిశోర్ (పికే) కేవలం నాయకుడు తప్ప టీమే పనిచేసేదని ఐ ప్యాక్ చెప్పిన ఫలితాలే వెలువడబోతున్నాయని ప్రకటించడంతో వైసీపీ శ్రేణుల్లోను ఉత్సాహం కనిపిసో_ంది. ఇక డోన్‌లో రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో చేయనన్ని అభివృద్ధి పనులు చేశామని ప్రజలంతా తమవైపే ఉన్నారని వైసీపీ అభ్యర్థి, ఆర్థిక మంత్రి బుగ్గన రాజేం ధ్రనాద్ విజయం తథ్యమని ఆ పార్టీ శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యర్థి పార్టీ అయిన టిడిపి అభ్యర్థి, మాజీ కేంద్ర సహాయ మంత్రి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి కుటుంబానికి ఎప్పటి నుండో నియోజకవర్గంలో పట్టు వుందని దీనికి తోడు కెఇ వర్గం, ధర్మవరం సుబ్బారెడ్డి వర్గీయులు కూటమి పార్టీలు పనిచేయడంతో తమ అభ్యర్థి విజయం తథ్యమని టిడిపి శ్రేణులు, కూటమి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. అయితే డోన్ నియోజకవర్గంలో బుగ్గన విజయాన్ని ఏవరు అపలేరనుకున్న సమయంలో కోట్ల జయ సూర్యప్రకాష్‌రెడ్డి ప్రత్యర్థిగా బరిలోకి దిగడంతో రాజకీయ సమీకరణలు శరవేగంగా మారి గెలుపోటములు నిర్ణయించడం విశ్లేషకులకు సైతం అందనంత కష్టతరంగా మారింది. ఎట్టికేలకు ఏ అభ్యర్థి గెలిచినా 5 నుంచి 10 వేల లోపు మెజార్టీ ఉంటుందని పలువురు భావిస్తున్నారు. అయినప్పటికి ఇరుపార్టీలు తమనే విజయం వరిస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ఏది ఏమైనా ప్రజాతీర్పు ఏవరివైపు ఉంటుందన్నది జూన్ 4వ తేది వరకు వేచిచూడాల్సిందే.

## గ్రంథాయాలన్ని తనిఖీచేసిన కార్యదర్శి



**బనగానపల్లె,మే16,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని శాఖ గ్రంథాలయాన్ని కార్యదర్శి కె.ప్రకాష్ గురువారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయాధికారి బషీర్ అహమ్మద్ రికార్డు మెయింటెన్స్ బాగుందని సంతృప్తి వ్యక్తం చేశారు. అలాగే సమ్మర్ క్యాంప్‌లో భాగంగా గ్రంథాలయానికి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులతో కార్యదర్శి ప్రకాష్ సంభాషించారు. వారితో ఇలాగే ప్రతిరోజు గ్రంథాలయాన్ని సందర్శించి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద.. పటిష్ట భద్రత..!

(మొదటి పేజీ తరువాయి ) :
సిసి టివి కెమెరాల్లో సీల్ కనిపించే విధంగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిసి పుటేజ్‌లు అన్ని కమాండ్ కం ట్రోల్‌కు కనెక్టు చేయబడి 24 గంటలు సిబ్బంది పర్యవేక్షిస్తుండేలా చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జిల్లావ్యాప్తంగా పోలీస్ పికెట్‌లు మొబైల్ పెట్రోలింగ్ పార్టీలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. గ్రామాల్లో ప్రజలు ఎలాంటి గొడవలకు వెళ్లకుండా గ్రామ సభలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించే విధంగా పోలీస్ యంత్రాంగం నిరంతరం పనిచేస్తుందన్నారు. ప్రజలు రాజకీయ పార్టీలకు ఎక్కడైనా ఇబ్బందులు కలిగిన తక్షణమే పోలీసులకు సమాచారం అందించాలని జిల్లా పోలీసులు అందుబాటులో ఉంటారన్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు ముగిసేవరకు ఎన్నికల కోడ్ అమలులో ఉంటుందని అసాంఘీక శక్తులు, రౌడీ షీటర్లపై ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. అపోహాలు, తప్పుడు సమాచారాలు, నమ్మి ఏవరైనా అవాంఛనీయ సంఘటనలకు పాల్పడితే పోలీస్‌శాఖ తీవ్రంగా పరిగణించి అటువంటి వాటిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు.

## శ్రీశైలం ఓకటవ పట్టణ.. రక్షక భటుడు.. ఆత్మహత్య..!




(మొదటి పేజీ తరువాయి ) :
శివశంకర్‌రెడ్డి అనే కానిస్టేబుల్ ఉదయం 5గంటల నుండి 6 గంటల లోపల స్టేషన్ తుపాకీతో కాల్చుకోని అత్మహత్యకు పాల్పడ్డాని పేర్కన్నారు. ఈ విషయం చాల దురదృష్టకరం అని అన్నారు. ఈ విషయంను హోంగార్డు, కానిస్టేబుల్ చూసి పై అదికారులకు తెలియజేసినారని తెలిపారు. ఈ కానిస్టేబల్ అ వివాహితుడుగా ఉన్నాడని తెలిపారు. ఇతను జులై 23 నుండి ఇక్కడ విధుల్లో కోనసాగుతున్నాడని వివరించారు. అదే విధంగా ఇక్కడ గతంలో కూడా కానిస్టేబుల్‌గా పనిచేయడం జరిగిందని వివరించారు. స్టేషన్‌లోని సిసి కేమేరాలను కూడా పరిశీలించడం జరిగిందని అన్నారు. అతనే స్వయనా రివాల్వర్ తీసుకోని పోయేది రికార్డు అయిందని చెప్పారు. దీనిమీదా ప్రాథమిక సమాచారం తీసుకోని కేసు దర్యాప్తు చేస్తామన్నారు. వారి యొక్క కుటుంబ సభ్యులకు సమాచారం తెలియపరచడం జరిగింది వారు వచ్చిన తరువాత వారి నుండి కూడా వివరణ తీసుకోవడం జరుగుతుందని అన్నారు. దర్యాప్తులో కానిస్టేబుల్ ఎందుకు అత్మహత్యకు పాల్పడ్డాడో పూర్తి వివరాలు తెలుస్తాయన్నారు.

## బెట్టింగ్ బాబాలు పుట్టుకొస్తున్నారు..

- ఐపిఎల్ నుండి రాజకీయం వైపు

**మద్దికెర,మే 16,ప్రభాతవార్త :** మద్దికెర మండలంలో క్రికెట్ అన్న..రాజకీయమన్నా..తెలియని వారు లేరు. గత కొద్దిరోజుల నుండి క్రికెట్‌పై ఆసక్తితో కొందరు బెట్టింగ్ బాబాలు పుట్టుకురాగా నేడు ఆ బాబాలు రాజకీయం వైపు ఓ కన్నేసి చూడడానికి సిద్ధంగా ఉన్నట్లు విశ్వసనీయ సమాచారం. ఇందులో కూడా 20ఏళ్ల నుండి 45ఏళ్లలోపు ఉన్న వాళ్లు ఆసక్తి చూపడం ఓ సంచలనమే. గెలిచిన వారు ఆనందంగా ఉంటారు..ఓడిన వారు అప్పులపాలు అవ్వాల్సి వస్తుంది. ఏదేమైనా బెట్టింగ్ బాబాలను అరికట్టాల్సిన భాద్యత అధికారులతో పాటు ప్రతిఒక్కరిపై ఉంది.

ఱ

## బిసిజి వ్యాక్సినేషన్‌కు విశేష స్పందన



**ఆళ్లగడ్డ, మే 16, ప్రభాతవార్త:**
రుద్రవరం మండలం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్ర పరిధిలో 9వ సచివాలయంలో గురువారం వైద్యాధికారులు డా.అమర్నాధ్‌రెడ్డి, డా.గాయత్రిల అధ్వర్యంలో నిర్వహించిన అడల్ట్ బిసిజి వ్యాక్సినేషన్‌కు విశేష స్పందన లభించింది. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 60 స ంవత్సరాలు పైబడిన ఆరు క్యాటగిరిల వారికి క్షయవ్యాధి రాకుండా నివారించేందుక బిసిజి వ్యాక్సినేషన్ వేయడం జరిగిందని 9వ సచివాలయ పరిధిలోని 630 మందికి గాను 424 మందికి బీసీజీ టికా వేశామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్‌లు, ఎఎన్‌ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీ



**బనగానపల్లె,మే16,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని పెట్రోల్‌బంకు సర్కిల్‌లో సీఐ గంటా సుబ్బారావు ఆధ్వర్యంలో పోలీసులు గురువారం వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ తనిఖీల్లో ద్విచక్ర వాహనాలకు సంబంధించిన పత్రాలను పరిశీలించి, వాహనాలకు సంబంధించిన నంబర్ ప్లేట్లు లేని వాహనాలకు నంబర్‌ప్లేట్లను బిగించుకోవాలని సూచించారు. అలాగే తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తెలిపారు. మైనర్లు వాహనాలు నడిపితే వారి తల్లిదండ్రులకు మొదటిసారిగా కౌన్సిలింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అలాగే వాహనదారులు హెల్మెట్ ధరించి రోడ్డు నిబంధనలు పాటించాలని, అతివేగంగా వెళ్లకూడదని, పరిమితికి మించి వాహనాల్లో ప్రయాణించకూడదని, మద్యం సేవించి వాహనాలను నడపకూడదని పోలీసులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పోలీసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే శ్రీదేవి వైపు ఓటర్లు మక్కువ చూపారు..

- రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు

**మద్దికెర,మే 16,ప్రభాతవార్త :** వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీదేవి వైపు ఓటర్లు మక్కువ చూపారని రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్ రేలంపాడు వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే శ్రీదేవి పత్తికొండకు అన్ని విధాలుగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందచేయడంలో ముందుందన్నారు. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో పత్తికొండ నియోజకవర్గ ప్రజలు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి కంగాటి శ్రీదేవి వైపు మక్కువ చూపారన్నారు. కంగాటి శ్రీదేవి గెలుపు తథ్యమని ఆయన పేర్కొన్నారు. ఆమె చేసిన అభివృద్దే గెలిపిస్తుందని కొనియాడారు. రెండోసారి రాష్ట్రానికి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా, ఎమ్మెల్యేగా శ్రీదేవి ప్రమాణస్వీకారం చేస్తారని ధీమా వ్యక్తం చేశారు. అభివృద్ధి అంటే ఏమిటో చేసి చూపించే సత్తా ఒక్క వైసిపి పార్టీకే చెందుతుందన్నారు.

## దోమ కాటుకు గురికాకుండ దోమతెరలు వాడాలి



**పత్తికొండ,మే 16,ప్రభాతవార్త**
ప్రతిఒక్కరు దోమ కాటుకు గురికాకుండ దోమతెరలు వాడాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్యులు అరుణ్, సుజాత, కార్తీక్‌ల ఆద్వర్యంలో గురువారం పట్టణంలో ర్యాలీ, అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజ భాగస్వామంతోనే డెంగ్యూవ్యాధిని నివారించవచ్చని, దోమలు పుట్టకూడదు దోమలు కుట్టకూడదు అనే నినాదంతో ప్రతిఒక్కరు దోమతెరలు వాడాలన్నారు. ఆడ ఎడిస్ ఈజిప్ట్ జాతికి చెందిన టైగర్ దోమ ద్వారా డెంగ్యూ జ్వరంవచ్చునని కావున వెంటనే రక్త పరీక్ష చేసుకుని మందులు వాడాలన్నారు. ప్రతిఒక్కరు దోమలు పెరగకుండ, నీటినిల్వలు లేకుండ చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ వసుంధర, పబ్లిక్ హెల్త్ నర్స్ గంగరత్న, ఆరోగ్య పర్యవేక్షకులు రవికుమార్, లక్ష్మీదేవి, ప్రకాష్, వరలక్ష్మి, ఆరోగ్య కార్యకర్తలు చాముండేశ్వరి, నరసమ్మ, లక్ష్మీ, శంకరమ్మ, వసుంధర, వాణి, రుద్రమ్మ, లలిత, పుష్పాంజలి, లావణ్య, చైతన్య, కళావతి, హైమావతి, ఎంఎల్‌హెచ్‌పిలు కరుణ, ప్రసన్న, పుష్ప, అనిల్, మౌనిక, సమీం, శిల్ప, కుమార్, వాణి, గౌసియా, ఐసిటిసి కౌన్సిలర్ క్రెన్న, సురేష్, ఆశాలు పాల్గొన్నారు.

## టిటిడి జూనియర్ కళాశాల్లో ప్రవేశానికి అన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానం



**నంద్యాల విద్య, మే 16, ప్రభాతవార్త:** తిరుపతిలోని శ్రీ పద్మవతీ మహిళా జూనియర్ కళాశాల, శ్రీ వెంకటేశ్వర జూనియర్ కళాశాల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థుల నుంచి అన్‌లైన్‌లో ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు టిటిడి విద్యాశాఖాధికారి డా.భాస్కర్ రెడ్డి తెలిపారు. ఈనెల 31వ తేది వరకు అన్‌లైన్‌లో ధరఖాస్తు చేసుకోవాలన్నారు. తిరుమల వెబ్‌సైట్ నందు ఈధరఖాస్తులను విద్యార్థులు నమోదు చేసుకోవచ్చు. ఇంటర్మీడియట్ కోర్సుకు జూనియర్ కళాశాలను ఎంపిక చేసుకోవాలి. తెలుగుబాషలో కూడ ధరఖాస్తు చేసుకోవచ్చు. విద్యార్థులు నమోదు చేసిన వివరాల ప్రకారం గడువు ముగిశాక వారి ప్రతిభ రిజర్వేషన్ అధారంగా అయా కళాశాలల్లో అన్‌లైన్‌లో కేటాయించి విద్యార్థులకు ఎస్ఎంఎస్ పంపుతారు. సీటు పొందిన విద్యార్థి ధృవీకరణ పత్రాలను అప్లోడ్ చేస్తారు. విద్యార్థి ఇచ్చిన ధృవీకరణ పత్రాలు, అన్‌లైన్‌లో ఉన్న ధృవీకరణ పత్రాలు ట్యాలి కాకుంటే సీటును రద్దుచేస్తామని హెచ్చరించారు. కళాశాల ప్రాసెక్టును చదివి అన్‌లైన్ జాగ్రత్తగా చేయాలని సూచించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తమ ధ్యేయం..!

- ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్

**ఆలూరు,మే 16,ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ జాతీయ నాయకుడు రాహుల్‌గాంధీని ప్రధానమంత్రిని చేయడమే తమ ధ్యేయమని ఆలూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి అరకట్ల నవీన్ కిషోర్ అన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో చరవాణి ద్వారా మాట్లాడుతూ ఆలూరు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని అభివృద్ధి చేయడానికి ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతున్నామన్నారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్తామన్నారు. ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆలూరు నియోజకవర్గంలోని ఓటు హక్కును వినియోగించుకున్న ఓటర్లకు, ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించిన ఎన్నికల సిబ్బందికి, ప్రభుత్వ అధికారులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే రైతన్నలు సుఖసంతోషాలతో ఉంటారన్నారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే రైతుల పార్టీ అని గుర్తు చేశారు. కాంగ్రెస్ హయాంలో రాష్ట్రంలోని నిరుపేద ప్రజల కోసం దివంగత మాజీ ముఖ్యమంత్రి రాజశేఖర్‌రెడ్డి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి రాష్ట్ర ప్రజల మదిలో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన పేర్కొన్నారు.

## ఘనంగా జాతీయ డెంగ్యూ దినోత్సవం

**దేవనకొండ,మే 16,ప్రభాతవార్త :** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా దేవనకొండ పిహెచ్‌సి వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మలేరియా సబ్‌యూనిట్ అధికారి సాయిబాబా మాట్లాడుతూ ప్రతిఒక్కరు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమలు కుట్టకుండ దోమతెరలు ప్రతిఒక్కరు వాడాలన్నారు. అదేవిధంగా నీటి నిల్వలను వారానికి ఒకసారి శుభ్రంగా కడుక్కోవాలని, దోమలు వ్యాప్తి చెందకుండ తమ చుట్టూ ఉన్న పరిసరాలలో నీటి నిల్వ లేకుండ చూసుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది సిహెచ్‌ఓ భాగ్యలక్ష్మి, సూపర్‌వైజర్స్ రంగస్వామి, హనుమంతు, సుభాకర్, సూపర్‌వైజర్లు, ఆశాలు, ఎంఎల్‌హెచ్‌పిలు పాల్గొన్నారు.

## గ్రంథాలకు నిలయాలు మన గ్రంథాలు

- గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ

**పగిడ్యాల, మే 16,ప్రభాతవార్త :**
మండల కేంద్రమైన పగిడ్యాల తెలుగు విజ్ఞాన కేంద్రంలో గురువారం గ్రంథాలయ అధికారిణి ఆద్వర్యంలో వేసవి విజ్ఞాన శిబిరము నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ మాట్లాడుతూ అందరు అన్నిరకాల పుస్తకాలు కొనలేరు, కాబట్టి గ్రంథాలయములో అన్నిరకాల పుస్తకాలు అందుబాటులో ఉన్నాయి కావున వాటిని వినియోగించుకోవాలనీ అన్నారు. విద్యార్థులు రోజు గ్రంథాలయము వచ్చి పుస్తకపఠనం చేసివిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలన్నారు. ఊహాలతో జ్యోతి , కలర్ పేపర్స్‌తో ఒక డిజైన్ తయారు చేయించారు. దీనివలన హస్తకళానైపుణ్యం అభివృద్ధిచెందుతుందన్నారు. విద్యార్థులు క్యారమ్స్, స్కిప్పింగ్, క్రికెట్ ఆటలు ఆడుకున్నారు. విద్యార్థులకు చాక్‌లెట్స్, బిస్కెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో 18మంది విద్యార్థులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**తుగ్గలి,మే 16,ప్రభాతవార్త**
మండల పరిధిలోని రాంపల్లి గ్రామ సమీపాన బైక్ ప్రమాదంలో మంగళవారం మృతిచెందిన బావిగడ్డ రమేష్ కుటుంబాన్ని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ గురువారం రాంపల్లి గ్రామానికి వెళ్లి పరామర్శించారు. ప్రమాదం ఎలా జరిగిందన్న విషయాన్ని ఎమ్మెల్యే అడిగి తెలుసుకుని మృతుడి కుటుంబాన్ని ఓదార్చి ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని నింపారు. అలాగే మృతుడి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు రాంపల్లి నాగభూషణం రెడ్డి కుమారుడు నరేంద్రనాథ్‌రెడ్డి, ఆ గ్రామ సర్పంచ్ మనీంద్ర, వెంకటరాముడుతో పాటు తదితరులు పాల్గొన్నారు.



# వసుధ ఫౌండేషన్ సేవలు చిరస్మరణీయం - టంగుటూరి శీనయ్య

## - వసుధ ఫౌండేషన్‌తో పేదల జీవితాల్లో వెలుగులు

## - అనారోగ్యానికి గురై ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్నవారికి వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం



**బనగానపల్లెరూరల్,మే16,ప్రభాతవార్త:** వసుధ ఫౌండేషన్ సేవలు మరువలేనివని అనారోగ్యంతో బాధపడుతున్న పేద ప్రజలు తమ ఆర్థిక పరిస్థితి సరిగాలేక ప్రైవేట్ ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకునే స్తోమతలేని వారికి తమ ఆర్థిక పరిస్థితి అడ్డు రాకూడదనే సదుద్దేశ్యంతోనే వసుధ ఫౌండేషన్ అనేక మందికి తమ వంతు ఆర్థిక సహకారం అందించి చిరస్మరణీయంగా నిలిచిందని వసుధ ఫౌండేషన్ ఉమ్మడి జిల్లాల బాధ్యులు, ప్రపంచ ఆర్యవైశ్య మహాసభ నంద్యాల జిల్లా అధ్యక్షులు టంగుటూరి శీనయ్య కొనియాడారు. దీనికి సహకరిస్తున్న వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజుకు టంగుటూరి శీనయ్య ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని స్థానిక టంగుటూరి శీనయ్య కార్యాలయంలో జోలాపురం గ్రామానికి చెందిన చాకలి వెంకటసుబ్బయ్య, బనగానపల్లె పంచమపేటకు చెందిన ప్రభాకర్, చెర్లోకొత్తూరు గ్రామానికి చెందిన బాల ఉసేనమ్మలకు ఒక్కొక్కరికి రూ.10వేలు చొప్పున మొత్తం రూ.30వేలు విలువ చేసే చెక్కులను టంగుటూరి శీనయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా టంగుటూరి శీనయ్య మాట్లాడుతూ వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజు సహకారంతో కరోనా కష్ట కాలంలో కూడా పేద ప్రజలకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేసి పేదలను ఆదుకోవడం జరిగిందన్నారు. అదే విధంగా విద్యార్థులకు పెన్నులు, నోటు పుస్తకాలు, ఉపకార వేతనాలను కూడా అందజేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు. వసుధ ఫౌండేషన్ ద్వారా లబ్దిపొందిన పలువురు మాట్లాడుతూ తమకు వసుధ ఫౌండేషన్ ద్వారా ఆర్థికంగా ఎంతో మేలు జరిగిందన్నారు. అలాగే బనగానపల్లె నియోజకవర్గంలో వసుధ ఫౌండేషన్ ద్వారా వందల మందికి లబ్ది చేకూరడం జరిగిందని ఇది కేవలం టంగుటూరి శీనయ్య సహకారంతోనే సాధ్యమైందని వారు గుర్తు చేశారు. అనంతరం వసుధ ఫౌండేషన్ చైర్మన్ మంతెన వెంకట రామరాజుకు, టంగుటూరి శీనయ్యకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టీచర్ నాగరాజు, మాజీ సింగిల్ విండో అధ్యక్షులు మల్లారెడ్డి, సీనియర్ న్యాయవాది నాగేంద్రారెడ్డి, తేదేపా నాయకులు జోలాపురం మదన్‌మోహన్‌రెడ్డి, తలారి తిరుమలయ్య, యాగంటిపల్లె బండి మల్లేశ్వరరెడ్డి, టపాల దస్తగిరి, మీరాపురం బత్తుల భాస్కర్‌రెడ్డి, ఆర్‌సి నాగిరెడ్డి, బెడదల అంకిరెడ్డి, బెడదల కృష్ణారెడ్డి, ఆర్యవైశ్య ప్రముఖులు కాసుల జంగంశెట్టి, బింగిమళ్ల సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# సెలవురోజుల్లో తరగతులు నిర్వహిస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలి



**కర్నూలు విద్య, మే 16, ప్రభాతవార్త:** కర్నూలు జిల్లా వ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థల్లో ముందస్తు అడ్మిషన్లు అరికట్టాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అధ్వర్యంలో నగరంలోని సిఆర్ భవన్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు సోమన్న మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా కార్పొరేట్ విద్యాసంస్థలు ముందస్తుగా అడ్మిషన్లు చేపట్టడం జరుగుతుందన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు ప్రకటనలు చేసినా ఏమాత్రం పట్టించుకోకుండా అడ్మిషన్లుచేస్తు నగరంలో వివిధ సంస్థలకు సంబంధించిన ప్రచార ప్లేక్సీలు ఏర్పాటు చేశారన్నారు. నారాయణ, చైతన , ఎడిపై ఢిల్లీ పబ్లిక్ స్కూల్, శ్రీలక్ష్మీ, మాంటిస్సోరి, ఇండస్, సెయిన్ జోసఫ్, యూనిక్, రవీంద్ర, ఇంటర్‌నేషనల్ విద్యాసంస్థలు అనుమతి లేకపోయినా కూడ ఇప్పటికే అడ్మిషన్లు పూర్తిచేశారన్నారు. ఈనెలలో చేసుకుంటే ఒక ఫీజు, జూన్ మాసంలో చేసుకుంటే ఒక ఫీజు అని మాయమాటలు చెప్పి కార్పొరేట్ విద్యాసంస్థలు అడ్మిషన్లు చేస్తున్నారన్నారు. ఇప్పటికే కొన్ని విద్యాసంస్థల్లో అడ్మిషన్లు పూర్తి అయ్యాయని బోర్డులు కూడ ఏర్పాటు చేశారన్నారు. జిల్లా విద్యాశాఖాధికారులు పేపర్ ప్రకటనలకు మాత్రమే పరిమితమయ్యారు తప్ప ఎక్కడ కూడ ప్రత్యక్షంగా సందర్శించింది లేదన్నారు. డిఈఓ, ఆర్ఐఓ తక్షణమే కార్పొరేట్ విద్యాసంస్థలను సందర్శించి అడ్మిషన్లపై చర్యలు తీసుకొని సీజ్ చేయాలన్నారు. కొని న్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలు సెలవు దినాల్లో కూడ విద్యార్థులకు మానసిక ఉల్లాసం లేకుండా తరగతులు నిర్వహిస్తున్నారన్నారు. ఎన్నికల సందర ్భంగా కార్పొరేట్ సంస్థలు దోపిడిచేస్తున్నా జిల్లాలో ఉన్న విద్యాశాఖాధికారులు ఏ ఒక్కవ విద్యసంస్థను సందర్శించింది లేదన్నారు. ఇప్పటికైనా కార్పొరేట్ విద్యాసంస్థల దందా దోపిడీని అరికట్టాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఏఐఎస్ఎఫ్ అధ్వర ్యంలో రేపటి నుంచి ప్రత్యక్ష అందోళనకు సిద్దమవుతామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర కోశాధికారి సి ఆశోక్, నగర నాయకులు అజయ్, మౌలాలి, షఫి, సూరి, దగ్గన్న, చిన్న, నవనీత్, తదితరులు పాల్గొన్నారు.

# సమాజంలో విద్యారంగం అత్యంత కీలకమైంది

## - విద్యతో పాటు విలువలు అవసరం

## - సరస్వతీ శిశుమందిర్ సభ్యులు



**నంద్యాల విద్య, మే 16, ప్రభాతవార్త:** విద్యారంగం సమాజంలో అత్యంత కీలకమైందని విద్యతో పాటు విలువలు కూడ ఉండే అవసరం నేటి విద్యార్థులకు ఎంతో అవసరమని రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.జి రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. నంద్యాల పిజి కళాశాలలో శిశుమందిర అచార్యుల శిక్షణకార్యక్రమం నిర్వహించారు. విద్యాభారతీ దక్షిణమధ్య క్షేత్ర సంఘటన కార్యదర్శి లింగం సుధాకర్‌రెడ్డి, విద్యాభారతీ దక్షిణ మధ్యక్షేత్ర కార్యకారణి సభ్యులు రామకృష్ణారెడ్డి అధ్యక్షతన ఈకార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జాతీయ విలువలతో కూడిన విద్య భారతీయ విలువలతో స్వతంత్ర్యం వచ్చిన తదుపరి నూతన విద్య అవసరమని భావించారు. భారతీ విలువలతో కూడుకున్న పాఠశాలలు విద్యారంగంలో ప్రారంభించారు. వారి కృషికారణంగానే శిశుమందిరం మనదేశంలో ప్రారంభించారు. విద్య ఉద్యమం దేశమంతా విస్తరించి ఈనాడు విద్యాభారతీ అనే సంస్థ విద్యారంగానికే తలమానికం అయిందన్నారు. శిశుమందిరాలు సమాజంలో ప్రశంసలు పొందుతున్నాయి. మంచి అచార్యులతో విద్యార్థులు, ఉన్నత మైన సమాజం సేవచేయాలనే తపన నిగూఢంగా ఉన్న అంతర్గత శక్తిని వెలికితీయడానికి ఈ శిశుమందిరాలు ఉపయోపడాలన్నారు. అచార్యత్వం ఉద్యోగం కాదు ఇది ఒక దీక్ష, నిరంతర తపస్సు ఇది ఒక సామాజిక దీక్ష అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రముఖులు సుధాకర్, ఆర్వేటి సత్యనారాయణ గుప్తా, బిసి నరసింహులు, డా.ఉదయ్‌శంకర్, భాస్కర్, రావుల సూర్యనారయణ తదితరులు పాల్గొన్నారు.

# రండి....ప్రభుత్వ కళాశాలలో చేరండి

## - గ్రామాల్లో ప్రభుత్వ కళాశాలల అధ్యాపకుల క్యాంపెయిన్



**బండిఆత్మకూరు, మే 16, ప్రభాతవార్త:** మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో రండి మా కళాశాలలో చేరండి అంటూ అధ్యాపకులు మండలంలోని సంతజూటూరు, పెద్ద దేవులాపురం, చిన్నదేవులాపురం, బోధనం, నారాయణాపురం, కరిమద్దెల, యర్రగుంట్ల గ్రామాల్లో తిరుగుతూ మా కళాశాలలో చేరండి మీ ఉన్నత లక్ష్యాలకు చేరండి అంటూ అధ్యాపకులు క్యాంపెయిన్ ప్రారంభించారు. ప్రభుత్వ కళాశాలలో అడ్మిషన్లు పెంచేందుకే కృషిచేస్తున్నామని అధ్యాపకులు తెలిపారు. కళాశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు విద్యార్థులకు, తల్లిదండ్రులకు వివరిస్తు ప్రతిభ కలిగిన అధ్యాపకులచే బోధన చేస్తున్నామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు రామసుబ్బారెడ్డి, రఘునాథ్‌రెడ్డి, నజీరుద్దిన్, సురేష్, ప్రసాద్, శివరామకృష్ణ, షబ్బీర్‌లు పాల్గొన్నారు.

# నిత్యన్నదాన వితరణకు లక్ష రూపాలయలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త :** శ్రీశైలం మహపుణ్యక్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యన్నదాన వితరణ పథకంనకు హైదరబాద్ వాస్తవ్యులు వి.కె.అశ్విన్ అనుదాత రూ.1,01,116/-ల విరాళమును పర్యవేక్షకురాలు టి.హిమబిందుకు అందజేసారు. ముందుగా శ్రీస్వామిఅమ్మవార్లను దర్శించుకోని అనంతరం దాతలు విరాళంను అందజేసారు. తదుపరి దాతలకు శ్రీస్వామివార్ల శేషవస్త్రాలతో సత్కరించి లడ్డూ ప్రసాదాలను దాతలకు అందజేసారు.

# ఘనంగా ముగిసిన విరామ బైబిల్ పాఠశాల





**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త :** శ్రీశైలంప్రాజెక్టు కాలనీలో గల ఎ.బి.యం.మొయిన్ చర్చిలో గత మూడు రోజుల నుండి చిన్న పిల్లలకు జరిగిన విరామ బైబిల్ పాఠశాల ఆధ్యాత్మిక బోదన గురువారంనాటితో ముగిసింది. ఈ అధ్యాత్మిక బోదన కార్యక్రమం సుండిపెంట విశ్రాంత ప్రధానోపాధ్యాయురాలు ఎం.మేరి లలిత ఆధ్వర్యంలో నిర్వహిచడం జరిగింది. ఈ చిన్నపిల్లల అధ్మాత్మిక బోదనకు హైదరబాద్ నుండి వాక్యపరిచారకులు వై.ప్రేమ్‌సాగర్ పాల్గొన్నారు. ఈ మూడు రోజులపాటు జరిగిన విరామ బైబిల్ పాఠశాలలో చిన్నపిల్లలకు ఆట, పాటలతో పాటు అయా ఆధ్యాత్మిక విషాయాలను బోదించడం జరిగింది. ఈ బోదనకు చిన్న పిల్లలు పెద్ద సంఖ్యాలో పాల్గొని ఉల్లాసంగా, ఉత్సాహంగా గడిపారు. ఈ అధ్యాత్మిక బోదనలో చిన్నపిల్లలు తెలుసుకున్న విషాయాలను తెలియపరిచారు. ఇటువంటి బోదన కార్యక్రమం నిర్వహించడం చిన్నపిల్లలకు అధ్యాత్మికంగా ఎంతగానో ఉపయేగపడుతుందని సంఘ పెద్దలు వినుకోండ మణిమార్టిన్ ప్రవీణ్ తెలిపారు. ముగింపు సందర్భంగా చిన్నపిల్లలకు భహుమతులను అందజేసారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు వినుకొండ జాన్, ఎలకపాటి లాజర్, ఊదర రాజమ్మ, ఎలకపాటి మరియమ్మ, తదితరులు పాల్గొన్నారు.



# బుగ్గ రామేశ్వరస్వామి.. కొలిచిన భక్తులకు కొంగుబంగారం

కర్నూలు జిల్లా ఓర్వకల్లు మండలం కాల్వబుగ్గ గ్రామంలో వెలసిన శ్రీ బుగ్గ రామేశ్వరస్వామి కొలిచిన భక్తుల కొంగుబంగారమై పూజలందుకుంటున్నాడు. ఇది కర్నూలు నుండి నంద్యాల వెళ్ళే రహదరిలో మనకు కనిపిస్తుంది. ఇక్కడ శివుడు బుగ్గరామేశ్వరునిగా మనకు దర్శనమిస్తాడు. పరశురాముని చే ప్రతిష్ఠించ బడుటచే ఈ స్వామి శ్రీ రామేశ్వరస్వామిగా పూజలందుకుంటున్నాడు. పరశురాముడు మాతృహనన పాతక నివృత్తి కోసం (తల్లిని చంపిన పాపాన్ని పోగొట్టు కోవడం కోసం) పలు తీర్థాల్లో స్నానాలు చేస్తూ, పలు ఋష్యాశ్రమాలను సందర్శిస్తూ, పలు దేవతా మూర్తులను ఆరాధిస్తూ, దేశ సంచారం చేస్తూ, ఈ ప్రదేశానికి వచ్చాడు. ఈ ప్రదేశం యొక్క ప్రశాంతత, పావనత్వాలకు ముగ్ధుడై, ఇక్కడ పంచ శివలింగాలను ప్రతిష్ఠించి పూజించినట్లు, తరించినట్లు స్థలపురాణం చెపుతోంది. ఆలయం ప్రశాంత వాతావరణంలో విలసిల్లుతోంది. ముఖమండపం, అంత్రాలయం గర్భాలయం అనే మూడుభాగాలుగా నిర్మించ బడింది. ప్రాచీన నిర్మాణాలు స్పష్టంగా కన్పిస్తున్నాయి. గర్భగుడిలో రామలింగేశ్వరుడు కొలువుతీరి ఉంటాడు. శ్రీ స్వామి వారి ఎడమవైపు ఉపాలయంలో శ్రీ భవానీ మాత నిండైన మూర్తితో భక్తులను కరుణిస్తూ దర్శనమిస్తుంది. ప్రాకారమండపాలున్నాయి. ఇక్కడ ఒక కోనేరు సహజ సిద్దంగా భూమి నుండి ఉబికి వచ్చిన నీటి ఊట 'బుగ్గ' వలన ఏర్పడి నీరు కాలువలా ప్రవహించటం వలన ఈ ప్రదేశానికి కాలువ బుగ్గ అనే పేరు వచ్చింది. ఇక్కడి కోనేరులో నీరు అత్యంత శుభ్రంగా పారదర్శకంగా ఉంటుంది. అక్కడి నుంచి వెలుపలికి వస్తే కోనేటి మధ్యలో ప్రక్కనే ఉన్న బుగ్గ రామేశ్వరుడు కొలువుతీరి ఉన్నాడు. అందంగా నిర్మించిన మెట్ల కోనేటి మధ్యలో శివలింగం, ఆ శివలింగం శిరస్సు నుండి పైకి ఉబికి వచ్చే నీటిధారనును మనం స్పష్టంగా చూడవచ్చు. ఇది అద్భుతమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తుంది. నీరు నిర్మలంగా ఉండి. రామేశ్వరుని శిరస్సు నుండి బుగ్గ వెలుపలికి ప్రవహించడం దర్శనీయమైన రమణీయదృశ్యమే. గర్భగుడిలో శ్రీ స్వామివారి పై నీటి బిందువులు పడతాయని చెపుతారు. కోనేటిలో అన్నికాలాల్లోను శివలింగం నుండి నీరు వస్తూనే ఉంటుందట. కాని కోనేటి లోని నీటి మట్టం మాత్రం పెరక్కుండా ఏర్పాట్లు చేయబడ్డాయి. ఇదే విధానం మహానంది లోను, యాగంటి లోను కూడా మనం చూడవచ్చు. ఈ ఆలయ ప్రాంగణం లోనే మరి మూడు శివాలయాలను కూడా మనం దర్శించుకోవచ్చు. ఇచ్చట పంచముఖేశ్వరుని విశ్వేశ్వరుని సేవించుకోవచ్చు . మహా శివరాత్రి నుండి మాస శివరాత్రి ఎన్నో ఉత్సవాలు శ్రీ స్వామికి అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఆలయంలో నిత్యాన్నదాన పథకం నిర్వహించబడుతోంది. శివరాత్రి రోజున ఇక్కడ విశేషంగా పూజలు జరుగును.



# అన్నా ఎవరు గెలుస్తరే....?

## - గెలుపుకోసం కోట్ల రూపాయల బెట్టింగ్‌లు



**నంద్యాల విద్య, మే 16, ప్రభాతవార్త:** ఏపీలో ఎన్నికల కోలాహలం ముగిసింది. ప్రభుత్వ కార్యాలయాలు.. ప్రైవేట్ సంస్థలు...నలుగురు ఎక్కడ కలిసినా ఒకటే చర్చ అన్న ఎన్నికలు ఎలా జరిగాయి....ఫలితాలు ఎలా ఉండబోతున్నాయి. ఏ నియోజకవర్గంలో ఏవరు గెలువబోతున్నారు, ఏ పార్టీకి ఎన్నిస్థానాలు వస్తాయి అనే ప్రశ్నలు సాధారణ పౌరుల నుంచి ప్రతి వ్యక్తి, ఉన్నతాధికారుల వరకు రాజకీయాలపై అసక్తి ఉన్న చాల మంది ఎన్నికల ఫలితాలపై అరాతీస్తున్నారు. ఎక్కడ ఎవరు గెలిచే అవకాశం ఉంది. ఫలాన అభ్యర్థి పరిస్థితి ఏమిటి, ఏ నియోజకవర్గంలో ఏ ఏ పార్టీల మధ్యపోటీ ఉంది అని చర్చించుకుంటున్నారు. ఇందులో కొందరు తమ బంధువులకు, స్నేహితులకు దూర ప్రాంతాల వారికి మీ ప్రాంతంలో ఏ పార్టీ గెలిచే అవకాశం ఉంది అని ఆరాతీయడం విశేషం. ఎన్నికల ఫలితాలు జూన్ 4న వెలువడనున్నాయి. దీనికి ఇంకా 19 రోజుల సమయం ఉంది. శాసనసభ, లోక్ సభ ఎన్నికల నేపధ్యంలో సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. వైసీపీ తిరిగి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందా? టిడిపి కూటమి అధికారంలోకి వస్తుందా? ఏ పార్టీకి ఎన్ని సీట్లు వస్తాయి. ఎవరు గెలుస్తారు. ఎంత మెజార్టీ వస్తుంది అన్న ప్రాతిపదికన బెట్టింగ్ రాయుళ్ల బరిలోకి దిగారు. కోట్ల రూపాయల పందేలు మొదలయ్యాయి. ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఈ బెట్టింగ్‌ల కోసం ఫోన్లలో యాప్‌లు ఏర్పాటు చేసుకొని ఒక సమూహంగా ఏర్పడి బెట్టింగ్ నిర్వహిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈబెటి ్టంగ్‌ల్లో ఎక్కువ మంది రాయలసీమ జిల్లాలోని కడప, నంద్యాల, కర్నూలు, మంగళగిరి, భీమవరం, పిఠాపురం, కుప్పం, కడప, ఉండి, పులివెందుల నియోజకవర్గాల్లో ప్రముఖులు పోటీచేయడంతో బెట్టింగ్‌లకు లక్షలాది రూపాయలు పందెలు కాస్తున్నారు. నంద్యాల్లో శ్రీనివాస సెంటర్‌కు చెందిన కొందరు వ్యక్తులు ఉమ్మడి కూటమి అధికారంలోకి వస్తుందని ఏవరైనా రూ.2 లక్షలు పందెం కాయవచ్చుఅంటూ వారికి టిడిపి అధికారంలోకి రాకపోతే డబుల్ అమౌంట్ ఇస్తానని ప్రచారం చేసుకోవడం విశేషం. ముఖ్యమంత్రిపైన ప్రతిపక్ష పార్టీ నాయకుడిపై వీరు పందెలు కాయడం చర్చనీయాంశంగా మారింది. పోలీసులు, ఎన్నికల కమిషన్ ఎన్ని ప్రతే ్యక చర్యలు చేపట్టినప్పటికి వాట్సాప్‌ల ద్వారా ఈ బెట్టింగ్‌ల కార్యక్రమం నిర్వహించడం విశేషం. నంద్యాల, శ్రీశైలం, బనగానపల్లె, పాణ్యం, నందికోట్కూరు, ఆళ్లగడ్డ, డోన్ నియోజకవర్గాల్లో టిడిపి, వైసీపీ అభ్యర్థులపై కూడ ఏవరు గెలుస్తారన్న దానిపై పందెలు కాయడం విశేషం, దీనిపై పోలీస్‌శాఖ ప్రతే ్యక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని ప్రజలు కోరుతున్నారు.

## కౌంటింగ్ ఏర్పాట్లకు సిద్ధంగా చేసుకోండి

**నంద్యాల, మే 16,ప్రభాతవార్తప్రతినిధి :** పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకు అవసరమైన ఏర్పాటు సిద్ధం చేసుకోవాలని జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు డాక్టరు కె.శ్రీనివాసులు రిటర్నింగ్ అదికారులు, సంబందిత నోడల్ అదికారులకు అదేశాలు జారీ చేశారు. గురువారము కలెక్టరేట్ లో అయన చాంబరులో జాయింట్ కలెక్టరు టి.రాహుల్‌కుమారరెడ్డితో కలిసి ఓట్ల లెక్కింపు ప్రక్రియపై సమావేశము నిర్వహించారు. ఈ సందర్బముగా జిల్లా ఎన్నికల అదికారి కలెక్టరు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ వచ్చే నెల 4వ తేదిన అర్జియం శాంతిరాం ఇంజనీరింగ్ కాలేజిల్లో నిర్వహించే పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికల ఓట్ల లెక్కింపుకుఅవసరమైన ఏర్పాటు సిద్ధం చేసుకోవాలని రిటర్నింగ్ సంబందిత నోడల్ అదికారులను అదేశించారు. బారత ఎన్నికల సంఘం సూచి ంచిన మార్గదర్శకాల మేరకు కౌంటింగ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. పార్లమెంటు, అసెంబ్లీ నియోజక వర్గాలకు సంబందించి ప్రతి కౌంటింగ టేబుల్ వద్ద సూపరువైజర్,అసిస్టెంట్ సూపరువైజర్ మైక్రోఅబ్జర్వర్ ఉండాలని ఇందుకు సంబందించి 760 మంది సిబ్బంది అవసరము అవుతారని అ మేరకు సిబ్బందిని సిద్ధం చేయాలనిమ్యాన్ పవర్ మేనేజమెంటు నోడల అదికారిని కలెక్టరు అదేశించారు. క్యూఅరట్రేడ్ రీదర పిజియోన్ హోల డ్రమహ్స వివి ప్యాడ పిజియోన్ హోల్ తదితర స్టేషనరీ సామాగ్రిని సమకూర్చాలని మెటీరియల మేనేజిమెంటు నోడల అదికారిని అదేశించారు. కౌంటింగ్ సిబ్బందికి అవసరమైన శిక్షణ ఇచ్చేందుకు మెటీరియల్‌ను సిద్ధం చేసుకోవాలని ట్రైనింగ్‌నోడల అదికారిన కలెక్టరు అదేశించారు. మొదట స్టోల్ బ్యాలెట లెక్కింపు పూర్తియిన తరువాతనే ఈవీయంల లెక్కింపు ప్రారంబించాలన్నారు. అన్ని పార్టీల ఏజెంట్ల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకొనసాగుతుందనిఅ మేరకు ఏర్పాటు సిద్ధం చేసుకోవాలని రిటర్నింగ్ అదికారులకు సూచించారు.ఈ సమావేశములో డిఅర్ఓ పద్మజ అన్ని అసెంబ్లీ నియోజక వర్గాల రిటిర్నింగ్ అదికారులు సంబందిత నోడల్ అదికారులు పాల్గొనా ్నరు.



## రాష్ట్రానికి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయం



**పత్తికొండ,మే 16,ప్రభాతవార్త :** రాష్ట్రానికి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావడం ఖాయమని ఎమె ్మల్యే శ్రీదేవమ్మ ధీమా వ్యక్తం చేశారు. గురువారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో ముఖ్య నాయకులు,కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన గెలుపు కోసం కృషి చేసిన ప్రతిఒక్కరికి పేరుపేరున ధన్యవాదాలు తెలిపారు. సొంత డబ్బులు కూడా ఖర్చు చేసి తన విజయం కోసం శ్రమించిన కార్యకర్తలను తాను ఎన్నటికీ విస్మరించనని సభాముఖంగా తెలిపారు. ఓటమి భయంతోనే టిడిపి నేతలు రెచ్చగొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. అలాంటి వారికి దూరంగా ఉండాలన్నారు. సొంత సోదరి పోటీలో ఉన్నట్లుగా భావించి నియోజకవర్గంలో ఎంతోమంది తన విజయం కోసం పనిచేశారని ఆనందం వ్యక్తం చేశారు. జూన్ 4న ఫలితాలు వచ్చేవరకు ఎటువంటి పరిస్థితుల్లోనూ ఘర్షణలకు దూరంగా ఉండాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో పత్తికొండ,తుగ్గలి,మద్దికెర మండలాల ముఖ్య నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమికి ఓటమి తప్పదు..!

**- ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి**



**ఆలూరు,మే 16,ప్రభాతవార్త :** ఈ నెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఎన్‌డిఏ కూటమికి ఓటమి తప్పదని ఆలూరు వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి విరుపాక్షి అన్నారు. గురువారం ఆయన ప్రభాతవార్తతో చరవాణి ద్వారా మాట్లాడుతూ సిఎం జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల రాష్ట్ర ప్రజలకు సుపరిపాలన అందించారన్నారు. సిఎం జగన్ సుపరిపాలన ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందన్నారు. ఎన్‌డిఏ కూటమి ఎన్ని రకాలుగా హింసకు పాల్పడినా రాష్ట్ర ప్రజలు మాత్రం ఎన్‌డిఏ కూటమికి ఈ ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెబుతారన్నారు. మరోసారి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో అన్ని స్థానాల్లో విజయకేతనం ఎగురవేసి మరోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సార్వత్రిక ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించిన అన్ని శాఖల అధికారులకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రామళ్లకోటలో 97 ఏళ్ల పూజారి దుగ్గిశాంతయ్య మృతి

**- పూజారి కుటుంబాన్ని పరామర్శించిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు,పలువురు ప్రముఖులు..**



**వెల్దుర్తి,మే16,ప్రభాతవార్త :** మండలంలోని రామళ్లకోట గ్రామానికి చెందిన కాశీవిశ్వేశ్వర స్వామి దేవాలయం పూజారి 97 ఏళ్ల వృద్ధపూజారి దుగ్గిశాంతయ్య అనారోగ్యంతో బాధపడుతూ తనకు ఫించన్‌ను గత 30 నెలలుగా ఆపేశారనే తీవ్ర మనోవేదనతో మృతిచెందినట్లు కుటుంబసభ్యులు గురువారం తెలిపారు.ఒకే రేషన్‌కార్డులో వితంతు ఫించన్ కూతరుకు,తనకు వచ్చే వృద్ధ్యాప్య ఫించన్ లో ఏదో ఒకటి ఇస్తామని అధికారులు చెప్పగా తను ఏలాగూ చనిపోతాను,తన కుమార్తెకే ఫించన్ ఇవ్వాలంటూ విన్నవించుకోగా అప్పటి నుంచి కుమార్తెకు వితంతు ఫించన్ కొనసాగుతూ వస్తుంది.ఆ ఫించన్‌తోనే కుమార్తె మూత్రపిండాల వ్యాధితో నడవలేని తండ్రి దుగ్గిశాంతయ్యను కుమార్తె ఆలానపాలన చూసుకుంటూ ఉండేది.కుమారులు అప్పుడప్పుడు వచ్చి బాగోగులు చూసి వెళ్లేవారు.ఈ విషయాన్ని గ్రామపెద్ద నాగయ్య ద్వార తెలుసుకున్న వెల్దుర్తికి చెందిన హెల్పింగ్‌హ్యాండ్స్ సొసైటీ అధ్యక్షులు వి.యం.హరిసింహానాయుడు తను,తన మిత్రులు,తనకు తెలిసిన వారితో కలిసి ప్రతి నెల కొంత నగదును వైద్యసేవలకై ఆ గ్రామానికి వెళ్లి ఇస్తూ ఉండేవాడు.ఇలా 30 నెలల నుంచి ఇస్తూనే అప్పుడప్పుడు అధికారులకు,ప్రభుత్వానికి సైతం ఇటువంటి వృద్దులకు నిబంధనలు సడలించి ఫించన్‌ను ఇవ్వాలని మొరపెట్టుకున్నాడు.కొద్దినెలల కిందట నిబంధనలు సడలించారని ఫించన్ వస్తుందని అధికారులు చెప్పినను ఫించన్ అయితే రాలేదు.అయితే ప్రతినెల వెళ్లి కొంత నగదును ఇచ్చే క్రమంలో హరిసింహానాయుడు ఇటీవల ఆ వృద్దుని వద్దకు వెళ్లగా తనకు వైద్యసేవలకు మందులు నగదు వద్దని ఇంత విషమివ్వాలని తాను చనిపోతానని కన్నీరు పెట్టుకొని తీవ్రమనోవేదన చెందాడని గుర్తుచేసుకున్నారు.చనిపోయిన విషయం తెలుసుకున్న హరిసింహానాయుడు గ్రామానికి వెళ్లి ఆ పూజారి మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ 80 సంవత్సరాలు దాటిన వృద్దులకు ఆంక్షలు లేకుండా వారికి వచ్చే ఫించన్‌ను ఇచ్చేలా ప్రభుత్వం అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.పూజారి అంత్యక్రియలకు సైతం తనవంతుగా ఆయన సహాయ సహకారాలు అందించారు.ఆ కుటుంబాన్ని ఆయనతో పాటు పలువురు పరామర్శించి తమ సంతాపాన్ని తెలియజేశారు.ఇన్ని నెలలుగా తన వంతు సేవా కార్యక్రమాలు చేస్తున్న అతన్ని పలువురు గ్రామపెద్దలు అభినందించారు.కుటుంబసభ్యులు,గ్రామస్తులు ఆ పూజారి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద 24 గంటల పటిష్ట భద్రత ఉండాలి

**కర్నూలు న్యూసిటి, మే 16, ప్రభాతవార్త:** స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద నియమించిన పోలీసు బలగాలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా.జి.సృజన పేర్కొన్నారు. గురువారం రాయలసీమ యూనివర్శిటిలోని ఇంజనీరింగ్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూంలో 8 అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన ఈవిఎం యంత్రాలను భద్రపరిచిన స్ట్రాంగ్ రూంలకు సిసి కెమెరాలు, లైవ్ ఫీడ్‌ను జిల్లా ఎస్పీ కృష్ణకాంత్, జేసి నారపురెడ్డి మౌర్యతో కలిసి జిల్లా కలెక్టరు డా.జి.సృజన పరిశీలించారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ రాయలసీమ యూనివర్శిటిలోని ఇంజనీరింగ్ బ్లాక్‌లో ఏర్పాటు చేసిన కంట్రోల్‌రూంలో ఈవిఎంలను భద్రపరిచిన స్ట్రాంగ్‌రూంలను సెక్యూరిటి కారిడార్‌లను కవర్ చేసేలా ఏర్పాటు చేసిన సిసి కెమెరాల పనితీరును పరిశీలించారు. కంట్రోల్ రూరంలో పార్లమెంటు, అసెంబ్లీకి సంబంధించిన స్ట్రాంగ్ రూంలు 24 గంటలు స్క్రీన్‌లలో డిస్‌ప్లే అవుతూ ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. కంట్రోల్ రూంలకు షిఫ్ట్‌లప్రకారం నియమించిన రెవిన్యూ సిబ్బంది వివరాలను పోలీస్ అధికారులకు అందజేయాలని డిఆర్వోను కలెక్టరు అదేశించారు. రాయలసీమ యూనిర్శిటి స్ట్రాంగ్‌రూంల వద్ద భద్రత దృష్ట్యా విధులు నిర్వహిస్తున్న కేంద్ర సాయుధ బలగాలు, ఆర్మీ రిజర్వు పోలీస్, స్థానిక పోలీసులకు తాగునీరు. భోజన ఏర్పాట్లలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా చూసుకోవాలని డిఆర్వో, టిడ్కో ఎస్‌ఈలను కలెక్టరు అదేశించారు. కలెక్టరు వెంట జేసి, పాణ్యం రిటర్నింగ్ అధికారి నారపురెడ్డి మౌర్య, అసిస్టెంట్ ట్రైని కలెక్టరు చల్లా కళ్యాణి, డిఆర్వో మధుసూదన్‌రావు, కుడా వైస్ చైర్మన్, వెబ్ కాస్టింగ్ నోడల్ అధికారి ప్రతాప్‌రెడ్డి, టిడ్కో ఎస్‌ఈ రాజశేఖర్, ఎమ్మిగనూరు రిటర్నింగ్ అధికారి చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.




## ఈత కొట్టు సేద తీర్చుకో..!

**కోవెలకుంట్ల , మే 16,ప్రభాతవార్త :** వేసవితాపము తీర్చుకోవడానికి గ్రామీణ ప్రాంతాల్లో యువకులు బావులను చెరువులను అశ్రయించిఆ ఈత కొట్టుతూ సేద తీర్చుకుంటున్నారు. ఉష్ణాత్రలు నానాటి తగ్గక పోవడముతో గ్రామీణ ప్రాంతాలో యువకులు సేద తీర్చుకోవడానికి చెరువు. బావును ఎంపిక చేసుకుంటునా ్నరు.సూర్యభగవానుడు ఉదయం 10గంటలకే భగ భగ మండుతుండటముతో తమ వేసవి తాపము తీర్చుకునేందుకు యువకులు ఈ సేత తీర్చుకునే పనిలో పడ్డారు. ఉష్ణాగ్రత్తల దెబ్బకు ప్రజలు బయటకు రావాలంటేనే జంకుతున్నారు. బయట ఎండలు ఇంట్లో ఉక్క పోత వల్ల జనము విలవిలాడుతున్నారు. పట్టణాల్లో శీతల పానీయాలతో ఉపశనము పొందితే గ్రామీణ ప్రాంతాల్లో యువకులు ఈత కొట్టుతూ సేద తీచ్చుకుంటున్నారు. ఇక వృద్దులు చిన్నారుల పరిస్థితి చెప్పనక ్కర లేదు. సాయంత్రము 5గంటలు దాటిన కూడా ఎండ తీవ్రత తగ్గక పోవడము యువకులు బావులు,లోతట్టు గుంతలు, ఈత కొట్టుతో సరదాగా ఉల్లాసంగా ఈతకొట్టుతూ ఇలా గడుపుతున్నారు.



**- పోలింగ్‌పై అవగాహన లేమి..**
**- ఓటు ఎవరికేసారో తెలియని పరిస్థితి..**
**- అయోమయంలో ఓటర్లు..**
**ఆందోళనలో నాయకులు..**
**- ఓటరుకు తెలియనితనం అభ్యర్థి దశ మార్చనుందా..?**
**- ఫలితంపై ప్రభావం ఎలా ఉంటుందో....**



## అటొక్కటి.. ..ఇటొక్కటి..!



**కోసిగి, మే 16, ప్రభాతవార్త :** "ఓటరుకు తెలియనితనం అభ్యర్థి దశ మార్చనుందా..ఓటర్ల నిరాక్షరాస్యత నేతల అంచనాలు తలకిందలు చేయనుందా.. ఏజెంట్ల అత్యుత్సాహం అభ్యర్థులకు శాపంగా పరిణమించనుందా..అంటే అవుననే సమాధానమే వస్తుంది. జిల్లాలో ఎన్నికల సందర్భంగా భారీ ఎత్తున డబ్బులు, నజరానాలు, మద్యం పంపిణీ, బహుమతులు వెల్లువెత్తిన విషయం తెలిసిందే.. అభ్యర్థులందరి వద్ద తృణమో, పణమో పొందిన ఓటర్లలో చాలమంది సమన్యాయం పేరిట ఒక ఓటు అటు... మరోకటి ఇటు వేశారన్న ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో క్రాస్ ఓటింగ్ ఎవరి కొంప ముంచనుందో తెలియని పరిస్థితి తలేత్తింది.. ముఖ్యంగా ఎన్నికల ప్రచారం చివరి ఘట్టంలో ప్రదాన పార్టీల ఎంపి, ఎంఎల్‌ఎల మధ్య సఖ్యత లేకపోవడంతో ఎవరికి వారు ఒక ఓటు తమకు వేసి మరోకటి మీ ఇష్టం అంటూ ఓటర్లకు నూరి పోసినట్లు తెలుస్తోంది. దీంతో పోలింగ్‌పై అవగాహన లేని ఓటర్లు అసలు తాము ఎంఎల్‌ఎకు ఎవరికి ఓటు వేసామో..ఎంపికి ఎవరికి ఓటు వేసామో తెలియక అయోమయంలో పడ్డట్లు పలువురు తెలుపుతున్నారు.. ఓటరు తికమక ప్రభావం ఎంపీ అభ్యర్థులపైన పడనుందా..లేక ఎంఎల్‌ఎ అభ్యర్థులపైనే పడనుందా..అనేది తెలియాలంటే జూన్ 4వ తేది ఫలితాల వరకు వేచి చూడాల్సిందే"...

పోలింగ్ ముగిసింది.. ఓ పనైపోయిందనుకున్నారు.. అయితే ఓటింగ్ సరళిపై విశ్లేషణలు అంతర్మథనాలకు తెర తీసారు. జరిగిన తప్పొప్పులను విశ్లేషించుకుంటున్న ప్రధాన పార్టీల అభ్యర్థులకు ఇప్పుడు క్రాస్ ఓటింగ్‌పై ముచ్చెమటలు పడుతున్నాయి. దీంతో ఓటరు అంతరంగం అంతుబట్టక సతమతమవుతున్నారు. ఇదిలా ఉండగానే ఓట్ల లెక్కింపునకు చాలా సమయం ఉండడంతో తమ భవితవ్యం ఏమిటో తెలిసి, తెలియక పోవడంతో అభ్యర్థుల్లో రోజు రోజుకు కొత్త అంశం టెన్షన్‌కు గురి చేస్తోంది..ఇప్పటి దాక క్రాస్ ఓటింగ్ తమకే ప్రయోజనమని భావించిన అభ్యర్థుల్లో కొందరికి ఇప్పుడదే క్రాస్ ఓటింగ్ తమ కొంప ముంచే ప్రమాదం ఉన్నట్లు తెలుస్తుండడంతో ఏమి జరుగుతుందోననే ఆందోళన మొదలైంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో 14 అసెంబ్లీ, 2 పార్లమెంట్ స్థానాలకు మే 13వ తేదిన నాలుగో విడత కింద జరిగిన పోలింగ్‌లో పెద్ద ఎత్తున క్రాస్ ఓటింగ్ జరిగినట్లు ప్రచారం జరుగుతోంది.. ఓటరుకు తెలియనితనం అభ్యర్థి దశ మార్చనుందా..ఓటర్ల నిరాక్షరాస్యత నేతల అంచనాలు తలకిందలు చేయనుందా..ఇరు పార్టీల వద్ద పుచ్చుకున్న నజరానకు వారికి (అభ్యర్థులకు) సమన్యాయం చేయాలని ఓటర్లు ఒక ఓటు అటు.. ఇంకొక ఓటు ఇటు వేసి చేతులు దులుపుకున్నట్లు తెలుస్తోంది. అంతేకాక ఓటు వేసే విధానం, ఈవీయంలపై ఓటరుకు సరైన అవగాహన లేకపోవడం ఫలితాల సరళినే మార్చే అవకాశం ఉందంటూ ప్రచారం జరుగుతోంది.. ఎంఎల్‌ఎ ఓటు ఒక పార్టీకి వేద్దామనుకుని వెళ్లిన ఓటర్లు పలువురు అయోమయానికి గురై మరో అభ్యర్థికి వేసినట్లు తెలుస్తోంది.. మరో వైపు ఓటర్లకు ఓటు వేసే విధానాన్ని పోలింగ్ సిబ్బంది వివరించే ప్రయత్నం చేసే సందర్భంలో కొంత మంది అభ్యర్ ్థల ఏజెంట్లు వారిని అభ్యంతరం పెట్టడం, తమకేందుకులే అనుకుంటూ సదరు పోలింగ్ సిబ్బంది ఓటరుకు అవగాహన కల్పించడంలో పెద్దగా ఆసక్తి చూపకపోవడం వంటి కారణాలతో అసలు తాము ఎంఎల్‌ఎకు ఎవరికి ఓటు వేసామో..ఎంపీకు ఎవరికి ఓటు వేసామో నని పలువురు ఓటర్లు చర్చించుకుంటున్నారు. ఎంపీ అభ్యర్థికి తెలుపు, ఎంఎల్‌ఎ అభ్యర్థికి పింక్ కలర్‌తో ఉన్న బ్యాలెట్‌లను కేటాయించింది తెలిసిందే..పోలింగ్ కేంద్రంలో ఒకవైపు ఎంపీ, మరోవైపు అసెంబ్లికి ఓటు వేసే పరిస్థితి ఉండడంతో ఏ యంత్రం ఎంపీదో,. ఏ బూత్ ఎంఎల్‌ఏదో తెలియని తికమక పరిస్థితిని నిరక్షరాస్యులైన ఓటర్లు ఎదుర్కొన్నారు.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ప్రధాన పార్టీల అభ్యర్థులు తమకు లేదా తమ పార్టీ గుర్తుకు ఓటేయ్యాలనే చెప్పారే తప్పా.. ఓటు ఎలా వేయాలో వివరించలేదు.. ఈవీఎం యంత్రంలో ఎన్నో స్థానంలో గుర్తు ఉందో కూడా వివరంగా తెలుపలేదు..దీంతో నిరక్షరాస్యులైన చాలా మంది ఓటర్లు ఒకటి అక్కడా..ఒకటి ఇక్కడా వేసామని చెప్పుకుంటున్నారే తప్పా..ఏ విధంగా ఎంపీకా, ఎంఎల్‌ఎకా అని అడిగితే ఏమో అంటూ సమాధానం చెప్పడం వారిలో అయోమయానికి నిదర్శనంగా చెపుతున్నారు.. దీంతో ఎపుడు ఎం జరుగుతుందోననే ఆందోళన సదరు అభ్యర్థికి నిద్ర లేకుండా చేస్తున్నట్లు తెలుస్తోంది..మరి ఈ ఉత్కంఠ వీడాలంటే జూన్ నెల 4వ తేది వరకు ఆగాల్సిందే..

## దత్తాత్రేయ స్వామివారికి విశేషపూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,మే16,ప్రభాతవార్త :** లోక కల్యాణం కోస ం శ్రీశైలక్షేత్రంలో గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు నిర్వహించబడ్డాయి.ప్రతి గురువారం దేవస్థానం(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పజ కార్యక్రమం నిరి ్వఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు,ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయులు వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపసు ్సచేసారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

